ఎస్ఇకి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఫీజుల ఫీవర్



విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యింది. వేసవి సెలవులు ముగియడంతో పిల్లలు పాఠశాలల బాట పట్టారు. కొత్త సంవత్సరంలో వారికి కావాల్సిన పుస్తకాలు, యూనిఫాం తదితర విద్యా సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడే తల్లిదండ్రులకు అసలు కష్టాలు మొదలయ్యాయి. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది. పాఠశాలలు ప్రారంభానికి నెల రోజుల ముందు నుంచే పుస్తకాల కొనుగోలు, ఫీజులపై ఆయా పాఠశాలల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. ఈ మేరకు గత వారం రోజులుగా విద్యా సామగ్రి అమ్మకాలు ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్నాయి. ప్రయివేటు యాజమాన్యాలు తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. వేలాది రూపాయలు కట్టాల్సి రావడంతో పేద, మధ్య తరగతి తల్లిదండ్రుల జూన్ నెల బడ్జెట్ తడిసిమోపడవుతోంది.

- కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలల దోపిడీ
- పుస్తకాలు యూనిఫాం పేరుతో వసూలు
- తమ వద్దే అన్నీ కొనాలని హుకూం
- ఏది కొనాలన్నా వేలల్లోనే..!

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని పట్టణాల్లోనూ ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు ఉన్నాయి. టెక్నో, ఈసిలబస్, ఐపిఎల్ తదితర పేర్లతో క్యాంపస్‌లను నిర్వహిస్తున్నారు. తమ పాఠశాలలో అత్యుత్తమ విద్యా బోధన అందిస్తున్నామని చెప్పి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. నర్సరీ, ఎల్‌కెజి, యుకెజీకే రూ.30 నుంచి రూ.50 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ ఫీజు, పుస్తకాలు, యూనిఫాం తదితరం దీనికి అదనం. తమ పిల్లలు బాగా చదువుకోవాలన్న ఆశతో తల్లిదండ్రులు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడే వారిని కార్పొరేట్ యాజమాన్యం దోపిడీ చేస్తోంది. పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, యూనిఫాం తదితర అన్ని రకాల విద్యా సామగ్రి తమ వద్దే కొనాలంటూ ప్రయివేటు యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్నాయి. యూనిఫాం బయట రూ.800 ధర ఉంటే అదే కార్పొరేట్ పాఠశాలలో రూ.1500 నుంచి రూ.2000 వరకు వసూలు చేస్తున్నాయి. వీటి నాణ్యత కూడా అంతంత మాత్రంగానే ఉంటోంది. పుస్తకాలు కూడా వారి చెప్పిందే ధరగా ఉంటోంది. అనంతపురంలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో 4వ తరగతి చదవే విద్యార్థుల పాఠ్య పుస్తకాలు రూ.7 వేలు, 5వ తరగతి చదివే విద్యార్థి పుస్తకాలు రూ.8 వేల వరకు వసూలు చేస్తున్నారు. అందులో ఉన్న పుస్తకాలను పరిశీలిస్తే అన్నీ కూడా నోటు పుస్తకాలు ఉంటున్నాయి. బయట మార్కెట్లో ఈ నోటు పుస్తకాలు సగం ధరకే లభిస్తాయి. పెన్సిల్ దగ్గర నుంచి టెక్స్ట్‌బుక్ వరకు అన్నీ మా వద్దే కొనాలంటూ కార్పొరేట్, ప్రయివేటు యాజమాన్యం ఒత్తిడి చేయడంతో తల్లిదండ్రులు చేసేది లేక అధిక ధరలని తెలిసినా వాటిని కొనుగోలు చేయక తప్పడం లేదు. ప్రస్తుతం ఏ ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలను పరిశీలించిన అక్కడ పుస్తకాల వ్యాపార కేంద్రాలు కన్పిస్తాయి. కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు తెలివిగా పుస్తక విక్రయశాలను పాఠశాలకు సమీపంలోని ఓ ప్రయివేటు గదిలో ఏర్పాటు చేసుకుని విక్రయిస్తున్నాయి. పాఠశాలలో పుస్తకాలకు సంబంధించిన ఫీజును చెల్లించి, ఈ రసీదును పుస్తకాలు విక్రయిస్తున్న చోటుకు తీసుకెళ్తే అక్కడ వాటిని అందించేలా ఏర్పాటు చేసుకున్నారు.

ఎడాపెడా ఫీజుల పెంపు

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులకు అడ్డూఅదుపు లేదనే చెప్పాలి. ఎల్‌కెజి స్థాయికే రూ.30 వేలు(హాస్టల్ లేకుండా) వసూలు చేస్తున్నారు. హాస్టల్‌తో కలిపి అయితే ఈ ఫీజులు లక్షల్లో ఉంటున్నాయి. పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించేందుకు ఉపయోగించే అడ్మిషన్ ఫామ్‌కు సైతం రూ.500 వరకు వసూలు చేస్తున్నారంటే ప్రయివేటు దోపిడీ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, స్పోర్ట్స్ ఫీజు, స్పెషల్ ఫీజు, కల్చరల్ ఫీజు ఇలా అనే పేర్లతో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణలో అధికారుల నియంత్రణ లేకపోవడంతో ప్రయివేటు దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రయివేటు పాఠశాలలకు సంబంధించి యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఫీజుల విషయంలో ఈ కమిటీ నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి కమిటీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏ కార్పొరేట్ పాఠశాలలోనూ లేనట్లు తెలుస్తోంది. ఫీజుల నియంత్రణ విషయంలో అధికారులు నామమాత్రపు చర్యలు కూడా తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

పెరిగిన జూన్ బడ్జెట్

విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటాయి. జూన్ నెల అనగానే ఫీజుల భారాల గుర్తుకొచ్చి వారికి టెన్షన్ మొదలవుతుంది. ప్రస్తుతం తల్లిదండ్రుల పరిస్థితి ఇలాగే ఉంది. ఏడాదికేడాది ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు పెంచేసి తల్లిదండ్రులపై భారాలను మోపేస్తున్నాయి. పదో తరగతి విద్యార్థుల వరకు ప్రతి ఏడాది ఏదో రూపంలో కార్పొరేట్ పాఠశాలలు రూ.2వేలకు తక్కువ కాకుండా అదనంగా తల్లిదండ్రుల నుంచి ఫీజులను కట్టించుకుంటున్నాయి. ఇదేమని తల్లిదండ్రులు అడిగితే సంబంధం లేని సమాధానం చెబుతున్నారు. పిల్లల్ని చదివించాలన్న తాపత్రయంతో చేసేదేమీ లేక వేలాది రూపాయలను ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలకు చెల్లించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యను వ్యాపారంగా మార్చేశారు..!

విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే 2023-24కు సంబంధించి కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహించాయి. విద్యార్థుల తల్లితండ్రుల నుంచి లక్షలాది రూపాయలను ఫీజులు రూపంలో వసూలు చేస్తున్నాయి. పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాం తదిర పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.5500 నుంచి రూ.18,500 వరకు వసూలు చేస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పుస్తకాలు పాఠశాలలో విక్రయించరాదని ఉన్నప్పటికీ ఈ చట్టాన్ని భేఖాతరు చేస్తూ విచ్చలవిడిగా వ్యాపారం చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం పేరుతో ప్రతి పాఠశాలలో నిర్దేశిత ఫీజులు నిర్ణయించినప్పటికీ ఆ నిబంధనలను తుంగలోకి తొక్కి విద్యా వ్యాపారం చేస్తున్నారు. ఈ విషయాలన్నీ తెలిసినా విద్యా శాఖ అధికారులు ప్రేక్షక పాత్రకే పరిమితం అయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరాం, ఆర్ఐఒ సురేష్‌బాబులు ప్రయివేట్ కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టే చర్యలను వెంటనే తీసుకోవాలి. కలెక్టర్ గౌతమి స్పందించి జిల్లా విద్యా పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని నియంత్రించాలి.

ఓతూరు పరమేష్,
ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి.

విద్యుత్ భారాలతో

జనం నడ్డివిరుస్తున్న ప్రభుత్వాలు

- స్మార్ట్ మీటర్ల ముసుగులో దోపిడీ
- పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడాపెడా విద్యుత్ ఛార్జీలను పెంచి జనం నడ్డివిరుస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర 2వ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విద్యుత్ శాఖ ఎస్ఇ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం నగర 2వ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యుడు ముత్తుజా అధ్యక్షతన నిర్వహించిన ధర్నాకు రాంభూపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, విద్యుత్ సుంకం, సర్ ఛార్జీ ఇలా అనేక రూపాల్లో ప్రజల నుంచి సుమారు రూ. 25 వేల కోట్లు ముక్కుపిండి వసూలు చేసిందని విమర్శించారు. 2014 నుంచి 2023 వరకు వినియోగించిన కరెంటుకు నేడు సర్దుబాటు ఛార్జీల పేరుతో వసూలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణం పెంచిన అన్ని రకాల ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రూ.13 వేల కోట్లు గృహ వినియోగదారులకు, మరో రూ.6888 వేల కోట్లు వ్యయంతో, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు ప్రభుత్వం అమర్చబోతోందన్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రజాధనం స్మార్ట్ మీటర్ల ముసుగులో కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈ మొత్తం ప్రజాధనం మళ్ళీ ప్రజలపైనే ఛార్జీల రూపంలో వేయనున్నారని తెలిపారు. ఈ నిర్ణయాన్ని కూడా వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఇకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్ఫాన్, నగర కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, అన్వర్, సిఐటియు న్యూనగర అధ్యక్షుడు గురురాజు, మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి తిరుమలేష్, ఆటో యూనియన్ న్యూనగర అధ్యక్షుడు ఆజాం, లింగారెడ్డి, గఫూర్, శీన పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి ఉషశ్రీచరణ్

ముఖ్యమంత్రితో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీచరణ్ మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంకు జీవనాడి అయిన బీటీపీ ప్రాజెక్టు కాలువ పనులపై ముఖ్యమంత్రితో ఆమె చర్చించారు. త్వరలోనే బీటీపీ కాలువ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

35,195 క్వింటాళ్ల వేరుశగ పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లా వ్యాప్తంగా సబ్సిడీ వేరుశనగ విత్తన పంపిణీ కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఇప్పటి వరకు 39,106 మంది రైతులకు 35,195 క్వింటాళ్ల పంపిణీ చేశామన్నారు. ఆర్‌బికెలో విత్తనం కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకూ నాణ్యమైన వేరుశనగ కాయలు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

జెఎన్‌టియులో ముగిసిన ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-,అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని అధ్యాపకులకు ఉద్యోగోన్నతుల కోసం మంగళవారం రెండోరోజు ఇంటర్వ్యూలు ఉపకులపతి రంగజనార్ధన అధ్యక్షత కొనసాగాయి. అసోసియేట్ ప్రొఫెసర్ల నుంచి ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్లుగా ఉద్యోగోన్నతి కోసం కెరియర్ అడ్వాన్స్ మెంట్ స్కీం కింద ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో కెమికల్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ నుంచి ప్రొఫెసర్‌గా ఒకరు, మ్యాథ్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఒకరు, ఇంగ్లీష్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఇద్దరు, ఫిజిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫసర్ నుంచి అసోసియేట్ ప్రొఫసర్‌గా ఒకరు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఇంటర్వ్యూలు మంగళవారంతో ముగిశాయని విసి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సి.శశిధర్, అకడమిక్ డైరెక్టర్ వి.సుమలత, ఇంటర్వ్యూల ప్యానల్స్ సభ్యులు పాల్గొన్నారు.

నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

ఆమిద్యాలలో నూతన సచివాలయం ప్రారంభం

మాజీ ఎమ్మెల్యే విశ్వ, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ హాజరు

ప్రజాశక్తి ఉరవకొండ

సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయాల ని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ లిఖిత సూచించారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని మంగళవారం వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయన్నారు. ప్రజలకు పారదర్శక పాలనందించేందుకే సీఎం జగన్ గ్రామ, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చారన్నారు. ప్రజలు కూడా సచివాలయ సేవలను సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి చంద్రమ్మ, జెడ్పిటిసి పార్వతమ్మ, ఎంపిడిఒ చంద్రమౌళి, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తేజోనాథ్, పామిడి వీర, సర్పంచి శ్రీరాములు, ఉప సర్పంచి వెంకటరెడ్డి, ఎంపిటిసి ఓబయ్య, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ వెంకటేష్, బెస్త, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు రమణ, గోవిందు, వైసిపి నాయకులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-అనంతపురం

యు.శ్రీనివాస్

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో యు.శ్రీనివాస్ నిర్వహించిన పరిశోధనకు వర్శిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈయన "అన్ ఆడప్టివ్ అండ్ డీ సెంట్రల్ లైజెడ్ స్టేట్ ఫీడ్ బ్యాక్ కంట్రోల్ ఫర్ ఇంప్రూవింగ్ డంపింగ్ ఫెర్ఫామెన్స్ ఆఫ్ పవర్ సిస్టమ్" అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ నెల 2వ తేదీన నిర్వహించిన వైవాలో ఈ పరిశోధన అర్హత సాధించింది. జెఎన్‌టియు రెక్టార్ ఎం.విజయకుమార్ పర్యవేక్షణలో శ్రీనివాస్ ఈ పరిశోధన చేశారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

రాయదుర్గం : రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు పేరిట పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ బాలచంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున మాట్లాడుతూ ఇప్పటికే పెట్రోలు, డీజిల్, గ్యాస్, తదితర నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోగా, రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు పేరిట సర్దుబాటు పేరిట యూనిట్‌పై 40 పైసలు పెంచడం తగదన్నారు. ఉచిత పథకాల అమలు ముసుగులో విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారం మోపడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని, లేనిచో ప్రజలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నాగరాజు, శంకర్, మధు, రమేష్, తిమ్మరాజు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎఇ బాలచంద్రకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

సంక్షేమ పథకాలకు అర్హతే ప్రామాణికం

ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

డి.హీరేహాల్ : అర్హత ప్రామాణికంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరుస్తూ ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామ చంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పులకుర్తి గ్రామంలో మంగళవారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల స్థాయి అధికారులు, నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ భాస్కర్‌బాబు వైసిపి మం డల కన్వీనర్ వన్నూరుస్వామి, సచివాలయ కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచి శ్రీనివాస్‌రెడ్డి, బోయ మల్లికార్జున, పులకుర్తి చంద్ర, తొండ వెంకటేష్, నాగ, గని, హనుమంతరెడ్డి, కాంతారావు, కాశీంపీరా, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

కళ్యాణదుర్గం వైసిపిలో అసమ్మతి సెగ

- మంత్రి వ్యతిరేక వర్గీయుల ప్రత్యేక సమావేశం
- సొంతపార్టీవారిపై అక్రమ కేసులంటూ ఆరోపణ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

బోయ తిప్పేస్వామి నివాసంలో సమావేశం అయిన మంత్రి ఉషశ్రీ చరణ్ వ్యతిరేక వర్గీయులు

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే , రాష్ట్రస్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్‌కు సొంతపార్టీలోనే అసమ్మతి సెగ చుట్టుకుంది. మంగళవారం నాడు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయతిప్పేస్వామి స్వగృహం వద్ద నియోజకవర్గం పరిధిలోని మంత్రి వ్యతిరేక వర్గీయులు ప్రత్యేక సమవేశం ఏర్పాటు చేశారు. వైసిపి సీనియర్ నాయకులు దొణస్వామి, ములకనూరు తిమ్మరాయుడు, నారాయణపురం వెంకటేశులు, దొడగట్ట కిష్టప్ప, గూబనపల్లి భాస్కర్‌రెడ్డి, రేవన్న, గోళ్లసూరి, ఒంటిమిద్ది ఎర్రిస్వామి, హులికల్లు తిమ్మప్పలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత నాలుగేళ్లుగా మంత్రి నిర్వాకంపై తీవ్రస్థాయిలో వారు ఆరోపణలు చేశారు. పార్టీనే నమ్ముకుని గత కొన్నేళ్లుగా సేవ చేస్తున్న నాయకులను అణచివేస్తూ అక్రమ కేసులు బనాయించారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డిని సిఎం చేయాలన్న తపనతో ఉషాశ్రీచరణ్‌ను గెలిపించామన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తాను రఘువీరారెడికి సహకరించానని, మంత్రి అదిష్టానానికి ఫిర్యాదు చేయడంలో వాస్తవం లేదని బోయతిప్పేస్వామి స్పష్టం చేశారు. ఈ విషయం పై తాను నమ్మే దైవం మంజునాథస్వామి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమానానికి సిద్దం అన్నారు. ఇటీవల జరిగిన గడగడపకూ విజయోత్సవ సభలో స్థానిక నాయకులు ఏఒక్కరినీ మంత్రి పట్టించుకోలేదని అసమ్మతి నేతలు తెలిపారు. ముఖ్య నాయకులను కనీసం స్టేజ్‌పైకి కూడా పిలవకుండా అవమానించారన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్సీ, బీసీ మైనార్టీ ప్రజలు నాయకులు, కార్యకర్తలు స్థానికులకే మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి అధిష్టానం ఉషాశ్రీచరణ్‌కు టికెట్ ఇస్తే సహకరించే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఆమెకు కాకుండా ఎవరికి టికెట్టు ఇచ్చినా వారి గెలుపు కోసం పని చేస్తామని తెలియజేశారు. మంత్రి తీరుపై అదిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. నియోజకవర్గ పరశీలకుడిగా ఎంఆర్‌సి రెడ్డి ఉన్నప్పటికీ ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తల మనోభావాలను తెలుసుకోకుండా ఏపక్షకంగా వ్యవహరిస్తూ మంత్రికి వంత పాడుతున్నారని తెలిపారు.

పొగాకు నియంత్రణ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-అనంతపురం

జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నగరంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో అనంతపురం ఎంఇఒ వెంకటస్వామి ఆధ్వర్యంలో పొగాకు నియంత్రణ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పొగాకు నియంత్రణ కార్యక్రమం అధికారి డాక్టర్. జి.నారాయణస్వామి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల ఆవరణలో ధూమపానం చేసినా, పొగాకు ఉత్పత్తుల అమ్మకాలకు పాల్పడినా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అలాగే పొగాకు, వాటి ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించడంతో పాటు పొగాకు నియంత్రణ చటాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. మండల, పట్టణ స్థాయి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ ద్వారా నెలకు రెండుసార్లు అవగాహన కల్పించాలన్నారు. అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్, కలెక్టరేట్ ముందు అనధికార పొగాకు విక్రయదారులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి.శ్రీరాములు, ఎన్‌సిడి ప్రేమ్‌బాబు, పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

శిక్షణ విధుల్లో అసిస్టెంట్ కలెక్టర్

నార్పల: శిక్షణ విధుల్లో భాగంగా అసిస్టెంట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్‌కుమార్ మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. ఆయన వారం రోజుల పాటు మండల పరిషత్ ద్వారా అమలయ్యే ప్రభుత్వ పథకాలు, నిర్వహణ, సిబ్బంది విధులు, తదితర అంశాల గురించి తెలుసుకుంటారు. తొలుత ఆయన కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అలాగే వివిధ పథకాల అమలు తీరు, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం నార్పలలోని 4 సచివాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలిం చారు. ప్రతి రోజూ 3 నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం తప్పక నిర్వహించాలని ఆదేశించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. పిహెచ్‌సి ద్వారా జరుగుతున్న వివిధ సర్వేల ప్రగతిపై ఆరా తీశారు. ప్రజలకు సేవలను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ఆయన వెంట ఎంపిడిఒ దివాకర్, ఏవో ఉమాదేవి, సీనియర్ అసిస్టెంట్ నూర్‌మహమ్మద్, జూనియర్ అసిస్టెంట్లు నరేంద్ర, ఆనంద్, పంచాయతీ కార్యదర్శులు అశ్వర్థనాయుడు, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది ఉషారాణి, మంజుల, సాయి, శారద ఉన్నారు.

చిరుధాన్యాలు సాగు చేయండి : జెసి

శింగనమల : రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సూచించారు. మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామం రైతు భరోసా కేంద్రంలో మంగళవారం చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంపుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రైతులు జొన్నలు, కొర్రలు, రాగి పంటలు సాగుచేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, శాస్త్రవేత్తలు, తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపిడిఒ నిర్మలకుమారి, ఉద్యాన అధికారి కె.అమరేష్, ఇతర జిల్లా అధికారులు ఆర్‌బికె, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL CIVIL JUDGE CUM MACT -V AT BALLARI
MVC No.393/2022

Between:
Boya Thimmaraju @ Thimmaraju ...Petitioner
AND
Harish @ Jakkula Hareesh.
and others ...Respondents

NOTICE
NOTICE TO RESPONDENT NO.1
Harish @ Jakkula Hareesh son of Jakkula Chinnappa @ Chinna Appaiah, aged about 25 years, Driver of the Bolero Reg. No. AP 39/ TU 8813, R/o. B.C.Colony, Chenna Nayuni Kota, Thumucherla Post. Kanaganapalli Mandal, Ananthapura District -515541
NOTICE TO RESPONDENT NO.2
Smt. Jokkula Lakshmidevi W/o Jokkula Chinnappayya, aged about 58 years, owner of the Bolero Reg. No. AP 39/ TU 8813, R/o. B.C.Colony, Chenna Nayuni Kota, Thumucherla Post, Kanaganapalli Mandal, Ananthapura District 515541
WHEREAS, the above petitioner has filed the above claim petition under section 166 of IMV Act against you being the driver and owner of the Bolero Reg. No. AP 39/ TU 8813 for seeking compensation on account of injuries sustained to petitioner on 17.02.2022 at about 1.30 p.m. on Idukallu to Kalyanadurgam Road, Near Om Shanthi Ashramam, Idukallu Village. which , comes under the jurisdiction of Settur Police Station.
You are hereby directed to appear in this court in person or by a pleader duly instructed on 07/07/2023 at about 11.00 a.m. in the forenoon before this Honourable court to show cause against he above petition, failing wherein the petition will be heard and determined ex-parte. Given under my hand and seal of the court on this 2nd day of June 2023
(By order of the Court)
B.JAGANNATHA
ADVOCATE FOR THE PETITIONER, BALLARI

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM MACT - V AT BALLARI
M.V.C. No.667/2022

Between:
Smt. Beluguru Savitramma
And others ...Petitioners
AND
Nagesh @ Nagesh. B and others
...Respondents

NOTICE
NOTICE TO RESPONDENT NO.1
1.Nagesh @ Nagesh. B son of B. Obalesu, aged about 42 years, driver of the Lorry bearing Reg. No. AP 02/ W 4599, R/o. H. No.13- 1-133; M.G. Colony, Ananthapura A.P
NOTICE TO RESPONDENT NO.2
2. P. Lakshminarayana S/o. P. Chinna Venkataih, aged about 51 years, owner of the Lorry bearing Reg. No. AP 02/ W 4599, R/o. H. No. 25/45, Galam 'Street, Anantahpurar.A.P.
WHEREAS, the above petitioners have filed the above claim petition under section 166 of IMV Act against you being the driver and owner of the Lorry bearing Reg. No. AP 02/ W 4599 for seeking compensation on account of death of petitioner No. l's husband who died in a motor vehicle accident that occurred on 19.07.2022 at about 8.15 p.m. on NH 544 DD Road, Ananthapuram-Kalyadurga, beside Daneesh waraiah fields, near Gas Pipe line Godown, Atmakur Mandal, outskirts, of Atmakur Village, within jurisdiction of Atmakur Police Station.
You are hereby directed to appear in this court in person or by a pleader duly instructed on 06/07/2023 at about 11.00 a.m. in the forenoon before this Honourable court to show cause against The above petition, failing wherein the petition will be heard and determined ex-parte Given under my hand and seal of the court on this 1st day of June 2023 .
(By order of the Court)
B.JAGANNATHA
ADVOCATE FOR THE PETITIONER, BALLARI

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM MACT -V AT BALLARI
MVC No.1036/2022

Between:
B.Maraiah and others ...Petitioners
AND
Rama Chandrudu A and others ...Respondents

NOTICE
NOTICE TO RESPONDENT NO.1
Rama Chandrudu. A. son of A. Thimmaiah, aged about 50 years, driver of the Van Bearing Reg. No. AP'39/ TD 1992, R/o. H.No. 24-158-4-1, Kondapeta, Dhone, Kurnool District -518301
NOTICE TO RESPONDENT NO.2
D.Seshapani S/o. D. Rangaiah, aged about 45 years, owner of the Van Bearing Reg. No. AP 39/ TD 1992, R/o. H. No. 24-158-1-1, Kondapeta, Dhone, Kurnool District.
NOTICE TO RESPONDENT NO.3
Neelagiri Mastan Vali S/o. N. Abdul Sathar, aged about 48 years, Insurance Policy Holder of the Van Bearing Reg. No. AP 39/ TD 1992, R/o. H. No. 14-271-2, Kahapura, Adoni, Kurnool District -518301
WHEREAS, the above petitioners have filed the above claim petition under section 166 of IMV.Act against you being the driver, owner and policy of the Van Bearing Reg. No. AP 39/ TD 1992 for seeking compensation on aocount of death of petitioners mother Smt. Durgamma W/o. B. Obileshu who died in a motor vehicle accident that occurred on 26.10.2022 at about 10.00 a.m. infront of Basaveshwara Complex, Main Bazaar road, Palthur Village, Vidapanakal Mandal, within jurisdiction of Palthur Police Station.
You are hereby directed to appear in this court in person or by a pleader duly instructed on 07/07/2023 at about 11.00 a.m. in the forenoon before this Honourable court to show cause against The above petition, failing wherein the petition will be heard and determined ex-parte. Given under my hand and seal of the court on this 2nd day of June 2023
(By order of the Court)
B.JAGANNATHA
ADVOCATE FOR THE PETITIONER, BALLARI

ప్రారంభమైన పాఠశాలలు పూర్తికాని నాడు-నేడు పనులు

నార్పల : వేసవి సెలవుల అనంతరం సోమవారం నుండి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు పున:ప్రారంభమైనా నాడు-నేడు పనులు మాత్రం పూర్తికాలేదన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. మండలంలో 25 పాఠశాలల్లో రూ. 6 కోట్ల నిధులతో నాడు-నేడు పనుల కింద తరగతి గదుల నిర్మాణం, వంట గదులు, డైనింగ్ హాళ్లు, తదితర పనులు జరుగుతున్నాయి. ఆయా పనులను వేసవి సెలవులకు ముందే పూర్తిచేయాలని అధికారులు గుత్తేదారులను ఆదేశించినా పూర్తి చేయలేదు. దీంతో మరోసారి అధికారులు వేసవి సెలవుల పూర్తయ్యే లోపు అన్ని పాఠశాలల్లో ఎట్టి పరిస్థితుల్లో ఆయా పనులు పూర్తి చేయాలని గడువు విధించారు. అయినా నేటికీ పనులు పూర్తి కాలేదు. దీనిపై గుత్తేదారులు మాట్లాడుతూ చేసిన పనులకు బిల్లులు సరిగా రావడం లేదని, ఇంతవరకు చేసిన పనులకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టామని పేర్కొంటున్నారు. అధికారులు పనులు పూర్తి చేయడానికి గడువు విధించిన విధంగానే బిల్లులు కూడా మంజూరు చేయాలని కోరుతున్నారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి సాధ్యమైనంత త్వరగా నాడు-నేడు పనులను పూర్తి చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

లక్ష్మీదేవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

శింగనమల : ఆత్మహత్యకు పాల్పడిన లక్ష్మీదేవి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, మండల కార్యదర్శి భాస్కర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. తరిమెల గ్రామంలో రెండు నెలల నుంచి ఇరుగుపొరుగు వారికి గొడవలు జరుగుతూ ఉన్నాయి. ఈ విషయంలో పోలీసులు నిర్లక్ష్యం వ్యవహరించడం వల్లే ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు ఈ సంఘటనపై సమగ్ర విచార జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు లక్ష్మీదేవి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వాతరితో పాటు గంప మల్లయ్య. శంకర, రామాంజనేయులు ఉన్నారు.

లక్ష్మీదేవి మృతికి నివాళి

తరిమెల గ్రామంలో సోమవారం మృతి చెందిన లక్ష్మీదేవి మృతదేహానికి మంగళవారం శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు నివాళు లర్పించారు. అలాగే ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే వారు ఒక్కొక్కరు రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో దాసరి గంగాధర్, బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం, జంగంశెట్టి నవీన్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF 1ST ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM MACT-V, AT BALLARI
M.V.C. No.820/2022

Between:
Kurubara Lakshmana @ Lakshmana
And another ...Petitioners
AND
Boya Vijay and others ...Respondents
To,
Respondent No.1
Boya Vijay S/o. Boya Prasad, aged about 29 years, rider of motorcycle bearing Reg. No. AP-39/KV-9203, R/o. Palavaki Village. Kalyandurga Taluk, Ananthpur District. A.P.
Respondent No.2
Boya Mallesu S/o. Boya Ramanna, aged about 25 years, owner of the Motorcycle bearing Reg. No. AP-39/KV-9203, R/o. OBC Colony, Ramanepalli village, Beluguppa Mandal, Anathapur District, A.P, 515763.
Notice
WHEREAS, the above named petitioner has filed the above claim petition against you and other respondents under section 166 of Motor Vehicle Act for seeking compensation for death of petitioner's son in a motor vehicle accident, which took place on 31.08.2022 at about 9.10 p.m. near Gas Godown, on Mallapuram, Kalyandurga, Ananathpur District A.P.
You are hereby directed to appear in this court in person or by a pleader duly instructed on 13/07/2023 at about 11-00 a.m. in the fore-noon before this court to ow use against the above petition, failing which the petition will be heard and determined ex-parte. Given under my hand and seal of the court on this 9th day of June 2023.
(By order of the Court)
B.JAGANNATH
ADVOCATE FOR PETITIONER, BALLARI

IN THE COURT OF 'Ist ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM MACT-V AT BALLARI
M.V.C. No.277/2022

Between:
Smt Hemalatha @ Boya Hemalatha
And others ...Petitioners
AND
Nagesaiah.J and others ...Respondents
NOTICE
To,
Respondent No.1
Nageshaiah.J S/o J.Gangaiah, Aged about 34 years, Driver of the Lorry bearing reg No.AP-02/TE-4692 R/o 1-13, devara Banda village, Dhone taluk, Kurnool District -518221
Respondent No.2
Dudekula Dastagiri S/o Hussenappa Aged about 48 years, Owner of of the Lorry bearing reg No.AP-02/TE-4692 R/o D.No.15-1410, C.B. road, Tadipatri, Ananthapur District -515411
Notice
WHEREAS, the above named petitioner has filed the above claim petition against you and other respondents under section 166 of Motor Vehicle Act for seeking compensation for the sustained grevious nature of factures and injuries by the petitioner by name Smt Hemalatha @ Boya Hemalatha, which took place on 30-01-2022 at about 11.30 p.m. on Seeboi Village of Kalyanadurgam Mandal.
You are hereby directed to appear in this court in person or by a pleader duly instructed on 12/07/2023 at about 11-00.a.m. in the fore-noon before this court to show cause against the above petition, Failing which the petition will be heard and determined ex-parte. Given under my hand and seal of the court on this 8th day of June 2023.
(By order of the Court)
B.JAGANNATHA
ADVOCATE FOR PETITIONER, BALLARI

పేదల సొంతింటి కలను సాకారం చేస్తాం

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: పేదల సొంతింటి కల నెరవేర్చడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ-2, 3లలో ఆమిద్యాల, మూలగిరిపల్లి గ్రామాలకు చెందిన 130 మంది లబ్ధిదారులకు మంగళవారం స్థానిక పెన్నోబిలేసుని ఆలయ ఆవరణలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా విశ్వ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 32 లక్షల మంది పేదలకు ఇళ్లపట్టాలు ఇచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఆమిద్యాల గ్రామంలో వచ్చే ఏడాది జనవరిలోగా నిర్మాణాలు పూర్తి చేసి పేదల సొంతింటి కల ను సాకారం చేస్తామన్నారు. ఇందుకు లబ్ధిదారులు సహకరించాలని కోరారు. అనంతరం లబ్ధిదారులు విశ్వను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ షాబుద్దీన్, ఎంపిపి చంద్రమ్మ, జడ్పిటిసి పార్వతమ్మ, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తేజోనాథ్, సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచి వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవింద, ఎంపిటిసి ఓబన్న, మోపిడి, ఉత్తరం సర్పంచులు సిద్దార్థ, వంశీ, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటేష్, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆమిద్యాలలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

సిస్టం ట్యాంకులు, పైపులైన్ నిర్మాణానికి భూమిపూజ

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామ మారుతి నగర్‌లో రూ.4 లక్షల మండల నిధులతో చేపట్టిన సిస్టం ట్యాంకులు, పైపులైన్ నిర్మాణానికి మంగళవారం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి భూమిపూజ చేశారు. గత నెలలో చేపట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికులు తాగునీటి సమస్యపై విన్నవించారు. దీంతో మంగళవారం ఆయన పనులను ప్రారంభించి 4 సిస్టం ట్యాంకుల నిర్మాణంతో పాటు శ్రీరామిరెడ్డి తాగు నీటి పథకం నుంచి దాదాపు కిలోమీటర్ మేర నూతన పైపులైన్ నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

19న చేనేత సమస్యలపై కలెక్టరేట్ ముందు ధర్నా

అనంతపురం: చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19వ తేదీ కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి గోవిందు మంగళవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. వ్యవసాయం తర్వాత అతిపెద్దదైన చేనేత రంగం నేడు పాలకవర్గాల ప్రతికూల విధానాలకు బలైపోతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకృత, ఆర్థిక విధానాల వల్ల సంక్షోభం ఎదుర్కొంటున్నారు. చేనేతకు కేటాయించిన రిజర్వేషన్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో చేనేత కార్మిక సంఘాలు సమిష్టిగా ఉద్యమాన్ని సాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, మధు, పురుషోత్తం, రామాంజి, కతి లింగప్ప, నాగరాజు, నారాయణస్వామి, ఫరూక్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులు సూచించారు. ఆయన మంగళవారం జగనన్న కాలనీల్లో లేఅవుట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు.

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

చిరుధాన్యాల వాడకం ఆరోగ్యదాయకం

రాయదుర్గం రూరల్ : చిరుధాన్యాల వాడకం ఆరోగ్యదాయకమని ఎడిఎ లక్ష్మానాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని 74-ఉడేగోళం రైతు భరోసా కేంద్రంలో మంగళవారం చిరుధాన్యాల సాగుపై డివిజన్ స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎడిఎ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు లాభదాయకమని, ప్రతి రైతు తనకున్న భూమిలో కనీసం ఒక ఎకరా అయినా కొర్ర, రాగి, సజ్జ పంటలు సాగు చేయాలన్నారు. భవిష్యత్తులో చిరుధాన్యాలకు డిమాండ్ ఏర్పడుతుందని, కావున రైతులు ఆ దిశగా దృష్టి సారించాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చిరుధాన్యాలు తినాల్సిన రోజులు వస్తాయన్నారు. వీటి సాగుకు పెట్టుబడి తక్కువ, అధిక దిగుబడి వస్తుందన్నారు. చిరుధాన్యాల సాగుతో భూసారాన్ని సం రక్షించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మహేంద్ర, అహ్మద్ బాషా, నిర్మల్‌కుమార్, ఐదు మండలాల రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన ర్యాలీ చేపట్టిన అధికారులు

గుత్తి : చిరుధాన్యాలు సాగు చేయడం వల్ల అధిక దిగుబడి లభిస్తుందని మండల వ్యవసాయ అధికారి ముస్తాక్ అహ్మద్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించి చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచుతామన్నారు. తహశీల్దార్ మహబుబ్ బాషా మాట్లాడుతూ చిరుధాన్యాలతో చేసిన ఆహారం తింటే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. రోగాలు దరి చేరవని తెలిపారు.

18 ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు

ప్రజాశక్తి-గార్లదిన్నె

2024 జనవరి నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని తహశీల్దార్ ఉషారాణి బిఎల్‌వోలకు సూచించారు. స్థానిక తహశీల్దా ర్ కార్యాలయంలో మంగళవారం స్పెషల్ సమ్మరీ రివిజన్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో మృతిచెందిన, పెళ్లయి ఇతర గ్రామాలకు వెళ్లిన, ఇతర ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారిని గుర్తించి, వారికి సంబంధించి ఫారం-7, ఫారం-8 లో వివరాలు నమోదు చేసి అప్‌డేట్ చేయాలన్నారు. ఓట రు ఆధార్ సీడింగును త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకానికి సంబంధించి పట్టాదారులు, గ్రామస్తులతో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఓబుళాపురం గ్రామంలో రీసర్వే పనులు ప్రారంభమవుతాయని, కావున సంబంధిత పట్టాదారులు నోటీసు ఇచ్చిన రోజు వారికి సంబంధించిన ఆధారాలతో భూమిలో హాజరు కావాలని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో కుమార్, రైతులు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దార్ ఉషారాణి

అధికారులు లేని ఆర్‌బికెలు...!

బొమ్మనహాల్: మండల పరిధిలోని లింగదహాల్, గోవిందవాడ, శ్రీధరఘట్ట ఆర్‌బికె కార్యాలయాలకు రెగ్యులర్ అధికారులను నియమించాలని ఆయా గ్రామల రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళ వారం వారు లింగదహాల్ ఆర్‌బికె వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేక రులతో మాట్లాడుతూ ఈ మూడు గ్రామాల ఆర్‌బికెలలో రెగ్యులర్ అధికారులను నియమించ ని కారణంగా రెండేళ్ల నుంచి రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. రసాయన ఎరువులు సకాలంలో అందడం లేదని, రైతు భరోసా, పిఎం కిసాన్ పంపు సెట్లు, తదితర వాటి గురించి చేప్పే నాధుడే లేడని పేర్కొన్నారు. క్రాప్ బుకింగ్ చేయకపోవడం వల్ల పండిన పంటను అమ్ముకోవడానికి ఇబ్బందు లు పడుతున్నామన్లి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి మూడు ఆర్‌బికెలకు అధికారులను నియమించాలని లేనిచో మండల వ్యవసాయ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించా రు. కార్యక్రమంలో రైతులు బోయ మల్లేష్, బోదరాజు, గొల్ల రామకృష్ణ, నల్లారెడ్డి, కృష్ణారెడ్డి, హనుమంతప్ప, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

లింగదహాల్ ఆర్‌బికె వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

'శ్రీవెంకటేశ్వర వైభవం' పోస్టర్ ఆవిష్కరణ

అనంతపురం : అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న శ్రీసెవెన్ కన్వెన్షన్ హాలులో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో జూలై 28, 29తేదీల్లో నిర్వహించనున్న 'శ్రీవెంకటేశ్వర వైభవం' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్స్‌ను మంగళవారం కంచి కామ కోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి కర్నూలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ తిరుమలలో శ్రీవారికి జరిగే సేవలన్నింటినీ 'వైకుంఠ వాసుని సేవలో ఒక రోజు' పేరుతో సాయి ట్రస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాట్లాడుతూ జూలై 28, 29 తేదీల్లో శ్రీవారికి 18రకాల సేవలు నిర్వహి స్తామని, అందులో 70 జంటలు పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 87123 45520 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ

రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ యోగానందరెడ్డి

కందికాపుల సచివాలయం తనిఖీ

పుట్లూరు: మండల పరిధిలోని కందికాపుల సచివాలయాన్ని మంగళవారం ఎంపిడిఒ యోగానందరెడ్డి సందర్శించి సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అలాగే సిబ్బందితో మాట్లాడుతూ వైఎస్ఆర్ బీమా, జగనన్నకు చెబుదాం, స్పందనలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పు డు పరిష్కరించాలని సూచించారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, అలా కాకుండా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

కళ్యాణదుర్గం : గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నియోజకవర్గ సమన్వయ కమిటీ నూతన సభ్యులు తెలిపారు. పట్టణంలో మంగళవారం వారు విలేకరుల సమవేశంలో మాట్లాడుతూ పీసీసీ మాజీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, ప్రస్తుత అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజవర్గ సమన్వకమిటీలో తమను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పీసీసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రఘువీరారెడ్డి సలహాలు, సూచనల మేరకు గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేస్తామన్నారు. కార్యక్రమంలో తిమ్మప్ప, జియాఉద్దీన్, మల్లయ్య, మాల ఎర్రిస్వామి, ఈరన్న, దాదాపీర్, ఉద్దీప్, గోవిందర్, తిప్పేస్వామి, బలరాం పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడులను అరికట్టాలి

ఉరవకొండ : ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన విడపనకల్లు మండల తహశీల్దార్ ఈరమ్మను ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కేంగూరి ఎర్రిస్వామి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, చైతన్య పరిచే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ ఈరమ్మను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కరకముక్కల తిప్పయ్య, అల్లెప్ప,లక్ష్మమ్మ, వీరేశ్, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూముల కౌలుకు వేలం

ఉరవకొండ : పెన్న అహోబిలంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధిం చి మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో ఉన్న 418.89 ఎకరాల భూములను కౌలుకు సాగు చేసుకోవడానికి మంగళవారం దేవస్థానం ఆవరణలో ఆలయ అధికారులు వేలం పాట నిర్వహించారు. ఇందులో 6.02 ఎకరాలకు 12 మంది డిపాజిట్లు కట్టి వేలంలో పాల్గొని భూ ములు దక్కించుకున్నారు. 6.02 ఎకరాలకు గానూ మునుపటి కంటే రూ. 3,150 ఆదాయం పెరిగిందని ఆలయ కార్యానిర్వహణ అధికారి కె.విజయకుమార్ తెలిపారు. అలాగే 14వ తేదీ మోపిడి గ్రామంలో ఉన్న ఆలయ భూములకు వేలం పాట నిర్వహిస్తామని ఈవో తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి తాడిపత్రి గ్రూపు దేవాలయాల ఈఓ ఎం. సుబ్రహ్మణ్యం, సిబ్బంది దీపక్, నాగేంద్ర, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సాధనకై జీపుజాతా

పుట్లూరు: సాగునీటి సాధనకై చేపట్టిన రైతు గర్జన జీపు జాతాలో భాగంగా నాల్గవ రోజైన మంగళవారం పుట్లూరు మండల కార్యదర్శి డి.పెద్దయ్య అధ్యక్షతన మండలంలోని ఎ.కొండాపురం చేపట్టారు. ముఖ్యఅతిథులుగా జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, ఎస్.ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్రకాలువ (హెచ్ఎల్‌సి)ఆధునీకరణ, హంద్రీనీవా కా లువ సామర్థ్యం పెంపు, అప్పర్ భద్ర, నవలి ప్రాజెక్టులు ఆపాలని, పంటలకు గిట్టుబాటు ధర, పంట నష్టపరిహారం, పంటరుణాలు మాఫీ, తదితర డిమాండ్ల సాధనకై రైతులు పెద్దఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఈ నెల 21న అనంతపురం కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు. సి.పెద్దిరాజు, శీన, డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్దన్న, లక్ష్మీనారాయణ, శాంతకుమారి, దావీదు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రేపు 'అనంత' ఆణిముత్యాలకు సన్మానం

ఉరవకొండ : 2022-23లో పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కు లు సాధించిన విద్యార్థులకు ఈ నెల 15వ తేదీ పట్టణంలోని సెంట్రల్ హైస్కూల్ ప్రాంగణం లో సన్మానం చేస్తున్నట్లు ఎంఇఒ ఈశ్వరప్ప మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు, వజ్రకరూరు, ఉరవకొండ, కూడేరు, బెళగుప్ప మండలాల్లో విద్యనభ్యసించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను సన్మానిస్తున్నట్లు తెలిపారు.

జగనన్న విద్యాకానుక విద్యార్థులకు వరం

ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న విద్యా కానుక విద్యార్థులకు వరం అని విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి పేర్కొన్నారు. విడప నకల్లు మండల పరిధిలోని గడేకల్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఆమె విద్యార్థుల కు 'జగనన్న విద్యా కానుక' కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడు తూ సీఎం జగన్ రాష్ట్రంలో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నా రన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి సుశీల ఉమాశంకర్, హెచ్ఎం మనోహర్‌రావు, ఉపాధ్యాయులు పద్మ భవానీ, సాయికుమారి, ఎంపిటిసి ఓబులేసు, వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, ఉమాశంకర్, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: స్థానిక జడ్పీ హైస్కూల్‌లో ఎంపిపి దాసరి సునీత విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేటుకు దీటుగా తీర్చిదిద్దడంతో పాటు అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కావున ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి పార్వతి, హెచ్ఎం వసుంధర, విద్యార్థులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రంలో విద్యార్థులకు కిట్లు అందజేసిన ఎంపిపి సునీత

గడేకల్లులో విత్తన వేరుశనగ పంపిణీ చేసిన ఎంపిపి పుష్పావతి

రాయితీ విత్తన వేరుశనగ పంపిణీ

ఉరవకొండ : విడపనకల్లు మండల పరిధిలోని గడేకల్ గ్రామ పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో మంగళారం ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి రాయితీ విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం 40 శాతం సబ్సిడీపై విత్తన వేరుశన గ పంపిణీ చేస్తుందన్నారు. అనంతరం గడేకల్ రైతులకు వేరుశనగ బ్యాగులను పంపిణీ చేశా రు. కార్యక్రమంలో సర్పంచి సుశీల ఉమాశంకర్, వైసిపి నాయకులు కరణం భీమ్‌రెడ్డి, హంప య్య, శివారెడ్డి, మహేష్, వ్యవసాయ సహాయకులు విజయ్ కుమార్, ఎంపీఈఓ భూపతి, రైతులు పాల్గొన్నారు.

రక్తదాతల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

రాయదుర్గం: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఛేంజ్ ఫర్ సొసైటీ టీం, మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్, విద్యార్థి సంఘాలు, విద్యార్థులు, స్వచ్ఛంద, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మోడల్ కళాశాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఛేంజ్ ఫర్ సొసైటీ టీం సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాయదుర్గంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కోరారు. ర్యాలీలో విద్యార్థి సంఘాల నాయకులు కొట్రేశ్, అంజి, బంగి శివ, ఛేంజ్ ఫర్ సొసైటీ టీం సభ్యులు దివాకర్, మంజునాథ్, లింగేష్, భారతి, అనిత, రోజా, గాయత్రి, రాయదుర్గం కిరణ్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంపై ర్యాలీ చేపట్టిన విద్యార్థి సంఘాల నాయకులు